క్లుప్తంగా

రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న కలెక్టర్

ఏలూరు(మెట్రో): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో గతనెల 28 నుంచి 30 వరకు గుంటూరు జిల్లా వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో జరిగిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో విజేతలుగా నిలిచిన ఏలూరు జిల్లా విద్యార్థులను కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సోమవారం అభినందించారు. విజేతలకు కలెక్టర్ మెమెంటోలు అందజేశారు. జానపద గీతం బృంద విభాగంలో మోహన్ కృష్ణ గ్రూప్ (ఐఐఐటీ, నూజివీడు) విజేతగా నిలిచారు. జానపద నృత్యం బృంద విభాగంలో ద్వారతి గ్రూప్ (సెయింట్ థెరిసా మహిళా కళాశాల, ఏలూరు), వయొలిన్‌లో ఎం.శ్రీ వ్యాస్ (ఐఐఐటీ, నూజి వీడు), హార్మోనియంలో ఐ.బాలరాజు (ఐఐఐటీ, నూజివీడు) రెండో స్థానాల్లో నిలిచారు. జేసీ పి.అరుణ్‌బాబు, డీఆర్వో ఏవీఎస్ఎస్ మూర్తి, సెట్‌వెల్ సీఈఓ ఎండీహెచ్ మెహర్రాజ్, మేనేజర్ శ్రీ సత్యనారాయణ, ఏఓ కేజీ కెనడి, పర్యాటక శాఖ మేనేజర్ ఎస్.పట్టాభిరామన్న పాల్గొన్నారు.

వారిని అరెస్టు చేయాలి

ఏలూరు (టూటౌన్): ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా కందుకూరు, గుంటూరు ఇరుకు రోడ్లలో సమావేశాలు ఏర్పాటు చేసి తొక్కిసలాటల్లో 11 మంది సామాన్య ప్రజల ప్రాణాలు బలికొన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, అతని అనుచరులపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ డీవీ రామాంజనేయులు ఒక ప్రకటనలో కోరారు. చంద్రబాబు నాయుడు అధికారం దాహం, పబ్లిసిటీ పిచ్చికి ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాజమండ్రి గోదావరి పుష్కరాల్లో 29 మందిని చంద్రబాబు ప్రచార ఆర్భాటానికి పొట్టన పెట్టుకున్నారని విమర్శించారు. చంద్రబాబు సభల్లో ప్రజల ప్రాణాలు పోతున్నా జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించకపోవడం దారుమని పేర్కొన్నారు.

4న లూయీ బ్రెయిలీ జయంతి

ఏలూరు (టూటౌన్): ఈ నెల 4వ తేదీన స్థానిక కలెక్టరేట్ సమీపంలోని గిరిజన్ భవన్‌లో ఉదయం 10 గంటలకు బ్రెయిలీ లిపి ప్రదాత లూయీ బ్రెయిలీ 214వ జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు నీలకంఠ ప్రధాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ఎమ్మెల్యే ఆళ్ల నాని



ఎన్జీఓ క్యాలెండర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యేనాని, మేయర్ నూర్జహాన్



వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్ విడుదల చేసిన ఆర్జేడీ మధుసూదనరావు

ఏలూరు టౌన్: ప్రభుత్వం ఉద్యోగులు అంతా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని సూచించారు. ఏపీ ఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నానిని కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీఓ ఏలూరు తాలూక వార్షిక క్యాలెండర్‌ను నాని, మేయర్ నూర్జహాన్ చేతులమీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో ఏలూరు తాలూక అధ్యక్షుడు గొన్నూరి శ్రీధర్ రాజు, మహిళా విభాగం అధ్యక్షురాలు కె.నాగమణి, కార్యవర్గం సభ్యులు ఉన్నారు.

బీసీల సంక్షేమానికి ప్రాధాన్యత

ఏలూరు (టూటౌన్): రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు అర్బన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నాని సోమవారం తన క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులతో విడుదల చేశారు. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ బీసీలకు సముచిత స్థానం, గౌరవం ఇచ్చి ప్రోత్సహిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో ఏపీ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్, ఏలూరు అర్బన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లక్కోజు రాజగోపాలాచారి, బీసీ నాయకులు పాల్గొన్నారు.

తెలుగు పంచాంగం క్యాలెండర్ విడుదల

తెలుగు పంచాంగం 2023 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆళ్ల నాని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం విడుదల చేశారు. గత 20 సంవత్సరాలుగా పత్తిపాటి రామకృష్ణ, ఆచంట వెంకటేశ్వరరావులు క్రమం తప్పకుండా క్యాలెండర్‌ను ప్రచురించడం అభినందనీయమన్నారు. పంచాంగం, రాశి ఫలాలుతో కూడిన ఈ క్యాలెండర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం ఫొటోలు కూడా చూడ ముచ్చటగా ప్రచురించారంటూ వారిని అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ దిరిశాల వరప్రసాద్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, ఎన్.సుధీర్ బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, బీసీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ రాణించాలి

ఏలూరు (టూటౌన్): తూర్పుకాపులు అన్ని రంగాల్లోనూ రాణించాలని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బలగం సేతుబంధన సీతారామ్, జిల్లా అధ్యక్షుడు సరిపిడకల రామారావు అన్నారు. స్థానిక తూర్పుకాపు సంఘ భవనంలో పట్టణ అధ్యక్షుడు లంకా వెంకట రామోహన్‌రావు అధ్యక్షతన సోమవారం సాయంత్రం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బంకా ప్రసాద్, డిప్యూటీ మేయరు గుడిదేశి శ్రీనివాసరావు, పిన్నింటి మహేష్, సామంతుల లక్ష్మణరావు, బొరోతు బాలాజీ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధికి కృషి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయుల్లో చైతన్యం తీసుకువస్తామని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుడు గెడ్డం సుధీర్ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వైఎస్సార్ టీఎఫ్ క్యాలెండర్‌ను పాఠశాల విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ డి.మధుసూదనరావు విడుదల చేశారు. సుధీర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలనూ అర్హులకు అందేలా తమ సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. ఆర్జేడీ మధుసూదనరావు విద్యారంగానికి వినూత్నమైన రీతిలో విశేష కృషి చేస్తున్నారని, లిప్ కార్యక్రమం ద్వారా నూతన ఒరవడిని సృష్టించి దానిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేసే విధంగా ప్రభుత్వ మన్ననలను పొందడం విశేషమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీజేఏ స్టీవెన్, ఎంఈఓల సంఘం రాష్ట్ర కోశాధికారి సబ్బితి నరసింహమూర్తి, కాటి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా పనిచేయండి



ఆళ్ల నానికి పూల బొకేను అందిస్తున్న శశిధర్ రెడ్డి తదితరులు

ఏలూరు (టూటౌన్) : విధుల్లో సమర్థవంతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆళ్ల నాని సూచించారు. ఏలూరు పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మూడేళ్లు విజయవంతంగా విధులు నిర్వహించిన తేతలి శశిధర్ రెడ్డికి ప్రభుత్వం మరో మూడేళ్లు కొనసాగే విధంగా ఇచ్చిన ఉత్తర్వులను ఆయన సోమవారం అందించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా సమర్థతకు గుర్తింపు లభిస్తుందన్నారు. రెండో సారి పీపీగా బాధ్యతలు తీసుకున్న శశిధర్ రెడ్డిని అభినందించారు. తొలుత శిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు ఆళ్ల నాని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రీజనల్ కోఆర్డినేటర్ డీవీ రామాంజనేయులు, ఏపీపీలు ఆచంట వెకంటేశ్వరరావు, సీహెచ్ రాజేంద్రప్రసాద్, మిడతా రమేష్ తదితరులు ఉన్నారు.

అవ్వాతాతలకు అండగా సీఎం జగన్



ఏలూరు 7వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, కార్పొరేటర్ శ్రీదేవి, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది



రాణీనగర్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, కోఆప్షన్ సభ్యులు ముస్నుల జాన్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది

ఏలూరు టౌన్ : ఏలూరు నగరంలో పింఛన్ల పంపిణీ సోమవారం జోరుగా సాగుతుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల నుంచీ రూ.2750లకు పింఛన్ పెంచి ఇవ్వడంతో అవ్వాతాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు 47వ డివిజన్ రాణీనగర్‌లోని పదో సచివాలయం పరిధిలో ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, కోఆప్షన్ సభ్యులు ముస్నుల జాన్‌గురునాథ్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ చిరంజీవి మాట్లాడుతూ అవ్వాతాతల ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ సొమ్మును పెంచారని తెలిపారు. పిల్లలు సైతం పట్టించుకోని పరిస్థితుల్లో వృద్ధులకు సీఎం జగన్ అండగా నిలిచారని, వారంతా ఎంతో సంతోషంగా ఉన్నారని వివరించారు. వన్‌టౌన్‌లోని 7వ డివిజన్‌లో వృద్ధులకు రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, కార్పొరేటర్ పిల్లంగోళ్ల శ్రీదేవి చేతులమీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. డివిజన్‌లోని 53, 55 సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పింఛన్‌దారుల ఇళ్లకెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అండగా నిలుస్తూ ప్రతి కుటుంబంలోనూ పెద్దదిక్కుగా నిలుస్తున్నారని తెలిపారు. ఒకవైపు ప్రతి వర్గానికి సంక్షేమాన్ని అందిస్తూనే మరోవైపు అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె వివరించారు.

సంక్షేమ పథకాలు పేదలకు వరాలు

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు వరాలుగా మారాయని ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. సోమవారం స్థానిక ఎస్ఎంఆర్ నగర్‌లో ఆమె పింఛన్ల పంపిణీ చేపట్టారు. కుల, మత, వర్గ, పార్టీ బేధాలు లేకుండా అర్హులందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు మంజూరు చేస్తున్నారని కొనియాడారు. ఇచ్చిన హామీ మేరకు రూ.2 వేల పింఛన్‌ను దశల వారీగా రూ.3 వేలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రతినెల 1వ తేదీనే వృద్ధులు, వికలాంగుల ఇళ్లకే పింఛన్ అందిస్తోన్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని కృషితో ఏలూరు నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయన్నారు. నగరంలో ఇళ్లులేని పేదలందరూ పక్కా ఇంటి స్థలం అందుకున్నారని చెప్పారు. రూ.కోట్లు వెచ్చించి జగనన్నకాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. నగరంలో రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు అభివృద్ధి చేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ పెదబాబు, కార్పొరేషన్ అధికారులు ఉన్నారు.



ఆర్ఆర్‌పేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తరద్వార దర్శనం, స్వామివారి దర్శనానికి బారులుతీరిన భక్తులు



కనుల పండువగా ఉత్తర ద్వార దర్శనం

ఆలయాల వద్ద బారులు తీరిన భక్తులు



పేరయ్య కోనేరు ప్రాంగణంలో ఉత్తర ద్వార దర్శనమిస్తున్న శ్రీరాములవారు



పవరుపేట వాసుదేవాలయంలో ఉత్తరద్వార దర్శనమిస్తున్న స్వామివారు



ఆలయంలో ప్రత్యేక పూజలు



అగ్రహారంలో జనార్దన స్వామి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): పుష్యమాసం శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా సోమవారం నగరంలోని పలు వైష్ణవ ఆలయాల్లో స్వామి వార్ల వైకుంఠద్వార దర్శన ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వార్ల ఉత్తర ద్వార దర్శనాలు కనుల పండువగా జరిగాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని స్వామి వార్లను వైకుంఠద్వారంలో దర్శించుకుని తరించారు. విష్ణు సహస్రనామ పారాయణలతో నగరం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 5 గంటల నుంచి స్వామి ఉత్తర ద్వార దర్శనం ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని స్వామి వారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. నానికి ఆలయ ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి ఆండ్ర రవిశంకర్, ట్రస్టీలు స్వామి వారి జ్ఞాపికను, ప్రసాదం అందజేశారు. అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు, ఇతర అర్చకులు నానికి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికారు. చిన్నారి మోహన మౌవ్య బృందం ఆధ్వర్యంలో స్వామి వారికి కూచిపూడి నృత్య నీరాజనం పలికారు. అగ్రహారంలోని భూ, నీళా సమేత జనార్ధన స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6 గంటల నుంచి స్వామి వారిని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అలంకార అధ్యయనోత్సవాలను (రాపత్తు ఉత్సవాలు) ఉదయం 6.30 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మత్స్యావతార అలంకరణ చేశారు. పవర్‌పేట శ్రీదేవి, భూదేవి సమేత వాసుదేవ స్వామి ఆలయంలో స్వామి వైకుంఠ ద్వార దర్శనం ఉదయం 5.30 గంటల నుంచి ప్రారంభించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జగన్మోహిని అలంకరణ చేశారు. పేరయ్య కోనేరు ప్రాంగణంలో శ్రీరామ మందిరంలో ఉత్తర ద్వార దర్శనం వైభవంగా జరిగింది.

వ్యవసాయ కార్మిక సంఘం వినతి

ఏలూరు (టూటౌన్): కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను నవరత్నాలలో చేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెకంటేశ్వరరావు కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఉన్న ప్రభుత్వ భూములు పంపిణీ చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి బృందం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఆ వివరాలను స్థానిక సంఘ కార్యాలయంలో వెంకటేశ్వరరావు వెల్లడించారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు చేసిందని గుర్తుచేశారు. ఆ కమిటీ నివేదికను అమలు చేయాలని కోరారు. దీర్ఘకాలంగా పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. అసైన్డ్ భూములు అమ్మకాలపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన 9/77 అసైన్డ్ చట్టంలోని అన్ని సవరణలు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు పాటీలు పెంటయ్య, నాయకులు బుగ్గల ప్రభాకర్, బొల్లే ఏసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	16	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	48	చిక్కుడు కాయలు	56
వంకాయలు (కాంతులు)	52	చామదుంపలు	56
వంకాయలు (తెలుపు)	16	ములక్కాడలు	10-12
బెండకాయలు	30	కంద	26
పచ్చిమిర్చి	26	బీట్‌రూట్	38
కాకర కాయలు	30	కీరా దోస	48
బీరకాయలు	30	ఫ్రెంచ్‌బీన్స్	66
బీరకాయలు (పందిరి)	40	అల్లం	60
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	36	పాలకూర	08
దొండకాయలు	34	చుక్కకూర	08
బంగాళదుంపలు	30	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	06
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	38	బఠాణీ	60
ఆనపకాయ (1)	25	క్యాప్సికమ్	64
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	24-34

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	33
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	36
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	33

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	23
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	25
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	19
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	27
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	21
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	29
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	30
ఏలూరు -తిరుపతి	16.00	4830	34
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33

ఆకట్టుకున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రదర్శనలు



చిన్నారుల కూచిపూడి నృత్య భంగిమలు



ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం విశేష పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చన, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విష్ణు సహస్రనామ పారాయణ చేసి స్వామి నిత్య హోమాలు, నిత్య కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం ప్రదర్శించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సాయంత్రం 4.30 గంటల నుంచి తల్లాప్రగడ రామకృష్ణ శాస్త్రి సుందర కాండ - సీతాన్వేషణ అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. అనంతరం విజయవాడకు చెందిన బుర్రా పద్మనాభ శర్మ శ్రీరామ పట్టాభిషేకం అనే అంశంపై హరికథా కాలక్షేపం చేశారు. రాత్రి 8 గంటల నుంచి నగరానికి చెందిన అభినయ నృత్య భారతి సంస్థ ఆధ్వర్యంలో నాట్యాచార్య డి.మేమసుందర్ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆలయ అర్చకులు కిళాంబి మారుతీ శ్రీనివాస రామానుజాచార్యులు విశేష పూజలు చేయగా, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి ఆండ్ర రవిశంకర్ కార్యక్రమాలను పర్యవేక్షించారు.